RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 108 | శనివారం 22 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



### డీలిమిటేషన్‌పై ప్రత్యేక

## పార్లమెంట్ సమావేశాలు ?

మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లు విషయంలో కేంద్రం ఏం చేయనుందన్న అంశంపై ప్రస్తుతం ఉత్కంఠ నెలకొంది. ఈ వర్షాకాల సమావేశాల్లోనే బిల్లు పెడతారన్న అంచనాలు మొదట్లో వెలువడినా పేపర్ లీక్ అంశం వివాదాస్పదం కావడంతో డీలిమిటేషన్ అంశం తెరమరుగైనట్టు కనిపించింది. అయితే, డీలిమిటేషన్ కోసం కేంద్రం ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందన్న అంచనాలు ప్రస్తుతం వెలువడుతున్నాయి.

2



### ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిందే..

## పీఎస్ ఎదుట రాహుల్ గాంధీ నిరసన

పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నేడు నిరసనకు దిగారు. ఢిల్లీలోని పార్లమెంటు స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనకు తెరతీశారు. సంసద్ యాత్ర సందర్భంగా పెల్లెట్ గన్ ప్రయోగంతో తనకు గాయాలయ్యాయని సాహిల్ లోచాబ్ అనే యువకుడు ఆరోపించాడు. ఈ విషయమై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తాను ఎన్ని సార్లు కోరినా పోలీసులు లక్ష్యపెట్టడం లేదని ఆరోపించాడు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ నేడు సాహిల్ లోచాబ్‌ను వెంట తీసుకుని పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.

2



2

### సీజేపీ సహ వ్యవస్థాపకుడు

## అశుతోశ్ రాంకా బృందంపై దాడి.. చొక్కా చింపి మరీ దాడి..

కాక్రోచ్ జనతా పార్టీ (జజీపా) సహ వ్యవస్థాపకుడు అశుతోశ్ రాంకా బృందంపై దాడి జరిగింది. జైపూర్‌లోని రాంపురా కన్వర్‌పురాలో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు సీజేపీ బృందం లక్ష్యంగా దాడి చేశారు. వారిపై రాళ్లతో దాడి చేసి, తీవ్రంగా కొట్టి గాయపరిచారు. కార్యకర్తల కార్లు, ఫోన్లను కూడా దుండగులు ధ్వంసం చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 'స్కూల్ ఠీక్ కరో' కార్యక్రమంలో భాగంగా పాఠశాలను సందర్శించేందుకు వెళ్లగా ఈ దాడి జరిగింది. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు రాంపురా కన్వర్‌పురాకు అశుతోశ్ రాంకా తన బృందంతో వెళ్లారు.



2లో

# బహిష్కరించక ముందే వెళ్లిపోండి..

- సొంత పార్టీ వాళ్లు విమర్శలు చేస్తే ఎలా
- పార్టీని అధికారంలోకి తెచ్చింది రేవంత్
- కష్టపడుతున్న సీఎంపై బండలేస్తారా
- సీఎంపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం
- మీ తప్పుడు భాషకు సీఎం మూల్యం చెలించాలా?
- సీఎంపై ఎవరు తప్పుగా మాట్లాడినా చర్యలు
- ఏకవచనంతో మాట్లాడితే ఊరుకోం'
- కొండా సురేఖపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సుస్మిత వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని, అది పూర్తిగా ఆమె సొంత అభిప్రాయ మంటూ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు బాలు నాయక్, నాయిని రాజేందర్ రెడ్డి స్పందిస్తూ.. కొండా సురేఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని అన్నారు.

### హైకోర్టులో ఎమ్మెల్యేల పార్టీ

## ఫిరాయింపు కేసు విచారణ.. సెప్టెంబర్ 16న తీర్పు

2




తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. దీంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు న్యాయస్థానం తెలిపింది.



2

### టెర్రరిస్టులను

## వేటాడాల్సిందే.. భారత్‌కు పోలాండ్ మద్దతు

ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు తమ దేశం ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుందని పోలాండ్ రాయబారి ప్యోటర్ ఆంటొనీ స్విటాల్స్కి తెలిపారు. ఉగ్రవాద బాధితుల మైనందున తాము భారత్‌కు ఈ విష యంలో మద్దతు ఇస్తున్నామని తెలిపారు.

### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

## అమెరికా పర్యటన రద్దు

2



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దైంది. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. యూకే నుంచి అమెరికా వెళ్లాల్సిన ఆయన.. అక్కడకు వెళ్లకుండానే పర్యటనను రద్దు చేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు తెలుస్తోంది.



2

## హైదరాబాద్ అమీర్‌పేట్‌లో కర్ణాటక డిఫెన్స్ లిక్కర్ పట్టివేత

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం బిజెపికి అలవాటే: ఆది శ్రీనివాస్

హైదరాబాద్: సిఎం రేవంత్ రెడ్డి పర్యటనను కూడా బిజెపి రాజకీయం చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆరోపించారు. టిబిజెపి నేతలకు మెదడు పనిచేయడం లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా పనిలేక విదేశీ పర్యటనలు చేస్తున్నారా? అని ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం బిజెపికి అలవాటేనని మండిపడ్డారు. తెలంగాణలో తమ ఆటలు సాగవని అర్వింద్ గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. బిఆర్ఎస్, బిజెపి కలిసి కుట్రలు చేస్తున్నాయని కాంగ్రెస్ కు తెలుసు అని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.



# బహిష్కరించక ముందే వెళ్లిపోండి..

సొంత పార్టీ వాళ్లు విమర్శలు చేస్తే ఎలా

పార్టీని అధికారంలోకి తెచ్చింది రేవంత్

కష్టపడుతున్న సీఎంపై బండలేస్తారా

సీఎంపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం

మీ తప్పుడు భాషకు సీఎం మూల్యం చెలించాలా?

సీఎంపై ఎవరు తప్పుగా మాట్లాడినా చర్యలు

ఏకవచనంతో మాట్లాడితే ఊరుకోం'

కొండా సురేఖపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం

హైదరాబాద్,అన్వేషనేత్రం ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సుస్మిత వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని, అది పూర్తిగా ఆమె సొంత అభిప్రాయమంటూ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు బాలు నాయక్, నాయిని రాజేందర్ రెడ్డి స్పందిస్తూ.. కొండా సురేఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని అన్నారు.

### సుస్మిత వ్యాఖ్యలపై సురేఖ స్పందించాలి: బీర్ల ఐలయ్య

ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మామూలే అని.. సొంత పార్టీ వాళ్లు విమర్శలు చేస్తే ఎలా అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎత్తిన జెండాను దించకుండా పార్టీని అధికారంలోకి తెచ్చింది రేవంత్ అని.. ఆయనపైన విమర్శలు చేయడమేంటని ప్రశ్నించారు. సుస్మిత వ్యాఖ్యలపై కొండా సురేఖ స్పందించాలని డిమాండ్ చేశారు. కష్టపడుతున్న సీఎంపై బండలేస్తారా అంటూ మండిపడ్డారు. సొంత పార్టీ నేతలే సీఎంపై విమర్శలు చేయడం బాధాకరమని ఐలయ్య అన్నారు.

### సీఎంపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం: వేముల వీరేశం

కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు. కొండా సురేఖ భాష పార్టీని ఇబ్బంది పెడుతోందని.. సమంత విషయంలో కూడా ఇలాగే మాట్లాడారని మండిపడ్డారు. 'మీ తప్పుడు భాషకు సీఎం మూల్యం చెలించాలా? మీ ఎంటర్టైన్మెంట్ కోసం పార్టీ బలి కావాలా? అధికారంలోకి రావడానికి రేవంత్ చెమట చుక్కలు త్యాగం చేశారు. ముఖ్యమంత్రిని వీక్ చేయాలనే కుట్ర చేస్తున్నారు. పార్టీలో జరుగుతున్న వ్యవహారంపై స్పందిస్తున్నాం. సీఎంపై ఎవరు తప్పుగా మాట్లాడినా చర్యలు తీసుకోవాలి. సీఎం నిర్ణయాలను తప్పు పట్టడం దుర్మార్గం. ఆయన నిర్ణయాలు తప్పు పట్టేవాళ్లు పార్టీలో ఉండాల్సిన అవసరం లేదు. సొంత పార్టీ నేతలు ప్రతిపక్షాలకు గొంతు ఇస్తున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారిన వారిని పక్కన పెట్టాలి. పార్టీ వేదికలపై మాట్లాడాల్సిన విషయాలను బహిరంగంగా మాట్లాడతారా? మైక్ దొరికితే ఊగిపోతారా? సీఎంపై అసత్య ఆరోపణలు చేసినా, ఏకవచనంతో మాట్లాడితే ఊరుకోం' అని హెచ్చరించారు.

### సీఎం రేవంత్‌ను బలహీనపర్చాలని చూస్తున్నారు: బాలు నాయక్

పార్టీకి వ్యతిరేకంగా రాజ్‌గోపాల్ రెడ్డి మాట్లాడినా, బాలు నాయక్ మాట్లాడినా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. షోకాజ్ నోటీసులు ఇచ్చి అయిపోయిందని అనుకోవద్దని.. కులం, హోదాలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల కుట్రను సొంత పార్టీ వాళ్లు అమలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌ను బలహీన పర్చాలని చూస్తున్నారని, పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి కారణం రేవంత్ అని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని బాలు నాయక్ ధీమా వ్యక్తం చేశారు.

### ఒక్క ఎమ్మెల్యేతోనైనా సరిగా ఉన్నారా: నాయిని రాజేందర్

కొండా సురేఖపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏ పార్టీలోకి వెళ్తే ఆ పార్టీని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఒక్క ఎమ్మెల్యేతోనైనా సరిగా ఉన్నారా అని ప్రశ్నించారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని వదిలి పోయారని.. వెళ్లేప్పుడు బీఫారంలు తీసుకొని వెళ్లిపోయారని విమర్శించారు. నిరాధార ఆరోపణలు చేసి ప్రతిపక్షాలకు ఆయుధం ఇస్తున్నారన్నారు. ప్రభుత్వంలో ఉంటూ వ్యతిరేకంగా మాట్లాడడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది మంది త్యాగాన్ని వృధా చేస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు. తప్పు చేసిన వారిపై నిర్ణయాలు కఠినంగా తీసుకోవాలన్నారు. కులాన్ని అడ్డుపెట్టుకొని ఏమైనా చేస్తామంటే కుదరదన్నారు. డూప్లికేట్ మనుషులు.. ఒరిజినల్ కాంగ్రెస్ అని మాట్లాడుతున్నారని, ఏమైనా ఉంటే అధిష్ఠానం దగ్గర తీర్చుకోవాలని సూచించారు. పార్లమెంట్‌లో సురేఖ నియోజకవర్గంలో మెజారిటీ తగ్గిందన్నారు. పార్టీ నుంచి బహిష్కరించే ముందే వెళ్లిపోవాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి హితవు పలికారు.



# డీలిమిటేషన్‌పై ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ?

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లు విషయంలో కేంద్రం ఏం చేయనుందన్న అంశంపై ప్రస్తుతం ఉత్కంఠ నెలకొంది. ఈ వర్షాకాల సమావేశాల్లోనే బిల్లు పెడతారన్న అంచనాలు మొదట్లో వెలువడినా పేపర్ లీక్ అంశం వివాదాస్పదం కావడంతో డీలిమిటేషన్ అంశం తెరమరుగైనట్టు కనిపించింది. అయితే, డీలిమిటేషన్ కోసం కేంద్రం ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందన్న అంచనాలు ప్రస్తుతం వెలువడుతున్నాయి.నిన్న దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో అమిత్ షా నియోజకవర్గ పునర్విభజన అంశాన్ని ప్రస్తావించారు. డీలిమిటేషన్‌ను మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్న తమిళనాడు సీఎం ఈ సమావేశం తరువాత మెత్తబడినట్టు ప్రచారం మొదలైంది. సమావేశం అనంతరం విజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పార్లమెంటరీ ప్రాతినిధ్యంలో రాష్ట్రాల వాటా తగ్గకుండా రక్షణ కల్పించాలని అన్నారు. ఈ దిశగా కేంద్రం స్పష్టమైన హామీ ఇవ్వాలని అన్నారు.ఇక దక్షిణాది వాటా తగ్గకుండా ఉంటే డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించాల్సిన అవసరం లేదనే అభిప్రాయంలో డీఎంకే కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఇటీవలి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ఆగస్టు 13వ తేదీ వరకు జరిగిన విషయం తెలిసిందే. ఆ తరువాత సభను ప్రోరోగ్ చేయాల్సి ఉండగా ఇప్పటివరకూ ఆ దిశగా ఎలాంటి చర్య లేకపోవడంతో కేంద్రం ఏ నిర్ణయం తీసుకుంటుందో అన్న ఉత్కంఠ పెరిగింది.

# ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిందే.. పీఎస్ ఎదుట రాహుల్ గాంధీ నిరసన

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నేడు నిరసనకు దిగారు. ఢిల్లీలోని పార్లమెంటు స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనకు తెరతీశారు. సంసద్ యాత్ర సందర్భంగా పెల్లెట్ గన్ ప్రయోగంతో తనకు గాయాలయ్యాయని సాహిల్ లోచాబ్ అనే యువకుడు ఆరోపించాడు. ఈ విషయమై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తాను ఎన్ని సార్లు కోరినా పోలీసులు లక్ష్యపెట్టడం లేదని ఆరోపించాడు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ నేడు సాహిల్ లోచాబ్‌ను వెంట తీసుకుని పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. తొలుత రాహుల్ గాంధీ కన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే, న్యూఢిల్లీ డీసీపీ సచిన్ శర్మ పార్లమెంటు స్ట్రీట్ పీఎస్‌లో ఉన్నారని తెలియడంతో అక్కడకు వెళ్లారు. పెల్లెట్ గన్‌తో దాడి ఘటనపై దర్యాప్తు ఎంత వరకూ వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంపీ రాహుల్ గాంధీ అకస్మాత్తుగా రావడంతో పోలీసులు ఒకింత ఆశ్చర్యపోయారు. అయితే, ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు మాత్రం వారు తిరస్కరించారు. దీంతో, పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసనకు దిగారు.సంసద్ ఛలో యాత్ర సందర్భంగా పార్లమెంటుకు సమీపంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది విద్యార్థులపై పెల్లెట్ గన్‌తో కాల్పులు జరిపారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే, ఢిల్లీ పోలీసులు మాత్రం ఈ ఆరోపణలు తోసిపుచ్చారు. సీఆర్‌పీఎఫ్ కూడా ఇప్పటివరకూ స్పందించలేదు.

# సీజేపీ సహ వ్యవస్థాపకుడు అశుతోశ్ రాంకా బృందంపై దాడి.. చొక్కా చింపి మరీ దాడి..

రాజస్థాన్: అన్వేషనేత్రం ప్రతినిధి

కాక్రోచ్ జనతా పార్టీ (జజీపీ) సహ వ్యవస్థాపకుడు అశుతోశ్ రాంకా బృందంపై దాడి జరిగింది. జైపూర్‌లోని రాంపురా కన్వర్‌పురాలో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు సీజేపీ బృందం లక్ష్యంగా దాడి చేశారు. వారిపై రాళ్లతో దాడి చేసి, తీవ్రంగా కొట్టి గాయపరిచారు. కార్యకర్తల కార్లు, ఫోన్లను కూడా దుండగులు ధ్వంసం చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 'స్కూల్ ఠీక్ కరో' కార్యక్రమంలో భాగంగా పాఠశాలను సందర్శించేందుకు వెళ్లగా ఈ దాడి జరిగింది.గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు రాంపురా కన్వర్‌పురాకు అశుతోశ్ రాంకా తన బృందంతో వెళ్లారు. అయితే, కాలినడకన వారు గ్రామంలోకి ప్రవేశిస్తుండగా అప్పటికే అక్కడ వేచి ఉన్న కొంతమంది వ్యక్తులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సీజేపీకి వ్యతిరేకంగా వారంతా నినాదాలు చేశారు. అర్బన్ నక్సల్స్, దేశద్రోహులు, పాకిస్థానీలంటూ ఆరోపించారు. అయితే, సీజేపీ బృందంలోని మహిళలు వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. అయినా ఆగ్రహంతో ఊగిపోయిన ఆ గుంపు.. కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారు. గ్రామంలోకి ప్రవేశించకుండా వెంటపడి మరీ తరిమికొట్టారు. రాళ్లు సైతం విసిరి తీవ్రంగా గాయపరిచారు.

# టెర్రరిస్టులను వేటాడాల్సిందే.. భారత్‌కు పోలాండ్ మద్దతు

ఇంటర్నెట్ డెస్క్:

ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు తమ దేశం ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుందని పోలాండ్ రాయబారి ప్యోటర్ ఆంటొనీ స్విటాల్స్కి తెలిపారు. స్వయంగా ఉగ్రవాద బాధితులమైనందున తాము భారత్‌కు ఈ విషయంలో మద్దతు ఇస్తున్నామని తెలిపారు. అయితే, భారత్‌లో ఉగ్రవాదులు భయానక దారుణాలకు ఒడిగట్టారని అంగీకరించారు. ఈ విషయంలో భారత్‌తో తమ దేశాన్ని పోల్చలేమని వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీలో సెంటర్ ఫర్ హోలిస్టిక్ అండ్ ఇంటిగ్రేటెడ్ స్టడీస్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమం అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.'భారత్‌లో టెర్రరిస్టులు భయానక దాడులు చేశారు. ఈ విషయంలో మేము భారత్ వైపే ఉన్నాము. టెర్రరిస్టులు ఎక్కడున్నా వెంటాడే హక్కు భారత్‌కు ఉందని గతంలోనే మేము స్పష్టం చేశాము. ఈ విషయంలో మా విధానం స్పష్టంగా ఉంది' అని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పోలాండ్‌కు చెందిన డ్రోన్‌లను భారత్ వాడిందన్న వార్తలపై కూడా రాయబారి స్పందించారు. పాక్‌ను తప్పుదారి పట్టించేందుకు కొన్ని పోలాండ్ డ్రోన్స్‌ను భారత్ వాడి ఉండవచ్చని అన్నారు. ఈ విషయంలో పాక్‌ను అడ్డుపెట్టుకుని పోలాండ్‌పై వచ్చిన విమర్శలు తమను ఆశ్చర్యపరిచాయని వ్యాఖ్యానించారు. దీని వెనుక ఏదైనా విదేశీ అజెండా ఉందా? అప్పట్లో తనకు అనిపించిందని చెప్పుకొచ్చారు.పలు రంగాల్లో పోలాండ్‌కు భారత్ ప్రభావశీలమైన భాగస్వామిగా ఉందని అన్నారు. విచ్ఛిన్నకర శక్తుల ప్రభావంతో అతలాకుతం అవుతున్న ప్రస్తుత ప్రపంచానికి స్థిరత్వాన్ని, సుపరిపాలనను అందించే ద్వయంగా భారత్, పోలాండ్ నిలుస్తాయని అన్నారు.రెండో ప్రపంచయుద్ధం సందర్భంగా పోలాండ్ చిన్నారులకు ఆశ్రయమిచ్చిన నవానగర్ మహారాజ్ సర్ దిగ్విజయ్‌సింగ్‌జీ, రంజిత్ సింగ్‌జీ జడేజాను కూడా పోలాండ్ రాయబారి గుర్తు చేసుకున్నారు. పోలాండ్ ప్రజలకు ఆయన మంచిమారాజుగా గుర్తుండిపోయారని తెలిపారు. తమ దేశంలో ఓ కూడలికి ఆయన పేరు కూడా పెట్టుకున్నామని చెప్పారు. తన ఇంటిపేరులో కూడా సంస్కృత మూలాలు ఉన్నాయని అన్నారు. పోలాండ్, భారత్‌లు బింబప్రతిబింబాలని కూడా వ్యాఖ్యానించారు.

# హైకోర్టులో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ.. సెప్టెంబర్ 16న తీర్పు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. దీంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు న్యాయస్థానం తెలిపింది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ తరఫు న్యాయవాదులు హైకోర్టులో వాదనలు వినిపించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఆయా ఎమ్మెల్యేలు ప్రచారం చేసిన వీడియోలను న్యాయస్థానానికి సమర్పించారు. అభివృద్ధి కోసం మాత్రమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంటున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు కోర్టుకు తెలియజేశారు. ఏఐసీసీ అధికారిక కార్యక్రమాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేలు పాల్గొన్నారని, వీరి వీడియోలు ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ప్రసారం అయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని.. జాతీయ జెండాగా చెబుతున్నారని, జాతీయ జెండాలో అశోక చక్రం ఉంటుందని గండ్ర మోహన్ రావు.. కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే దానం నాగేందర్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికై, ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతూనే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేశారని కోర్టుకు వివరించారు. పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు. ప్రధాన పత్రికలు, టీవీ ఛానళ్లలో ప్రసారమైన వార్తా కథనాలు, వీడియోలను కూడా బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు న్యాయస్థానం ముందు ఉంచారు. ఇరుపక్షాల వాదనలు పూర్తవడంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు హైకోర్టు పేర్కొంది.

# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దు

హైదరాబాద్,

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దైంది. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. యూకే నుంచి అమెరికా వెళ్లాల్సిన ఆయన.. అక్కడకు వెళ్లకుండానే పర్యటనను రద్దు చేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 19 నుంచి 30 వరకు పదిరోజుల పాటు విదేశాల్లో సీఎం పర్యటించాల్సి ఉంది. విదేశీ పర్యటనలో భాగంగా బ్రిటన్‌తో పాటు అమెరికాలో ఉన్న ప్రముఖ యూనివర్సిటీలను సందర్శించి విద్యా విధానం, స్కిల్ డెవలప్‌మెంట్ విషయంలో ఆయా దేశాలు ఎలాంటి విధానాలను అవలంభిస్తున్నాయనే దానిపై ముఖ్యమంత్రి అధ్యయనం చేయాల్సి ఉంది. పలు అంతర్జాతీయ యూనివర్సిటీలను సందర్శించే విధంగా షెడ్యూల్‌ను ఖరారు చేశారు.ప్రస్తుతం లండన్‌లో ఉన్న సీఎం.. అక్కడ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, లండన్ బిజినెస్ స్కూల్‌ను సందర్శించాల్సి ఉంది. 23 వరకు లండన్‌లో పర్యటించనున్న సీఎం.. అక్కడి నుంచి అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లాల్సి ఉంది. ఈనెల 29 వరకు అమెరికాలో పర్యటించి.. తిరిగి 30న హైదరాబాద్‌కు తిరిగి రావాల్సి ఉంది. అయితే, విదేశీ పర్యటనలకు వెళ్తున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతుల కోసం సీఎంవో అధికారులు దరఖాస్తు చేశారు. యూకే పర్యటనకు అనుమతి లభించినప్పటికీ, అమెరికా పర్యటనకు అనుమతి లభించకపోవడంతోనే సీఎం రేవంత్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు సమాచారం.

# హైదరాబాద్ అమీర్‌పేట్‌లో కర్ణాటక డిఫెన్స్ లిక్కర్ పట్టివేత

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

నగరంలోని అమీర్‌పేట్‌లో కర్ణాటక డిఫెన్స్ లిక్కర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఆర్‌నగర్ ఉమేష్ చంద్ర విగ్రహం వద్ద అనుమానాస్పదంగా మద్యం బాటిళ్లతో ఉన్న వ్యక్తిని పోలీసులు గుర్తించారు. వెంటనే అతడిని తనిఖీ చేయగా.. తొలుత నాలుగు కర్ణాటక డిఫెన్స్ లిక్కర్ బాటిళు పట్టుబడ్డాయి. విచారణలో గోవర్ధన్ రెడ్డి అనే వ్యక్తి వద్ద నుంచి మద్యం తీసుకున్నట్లు సదరు వ్యక్తి వెల్లడించాడు. దీంతో వెంటనే గోవర్ధన్ రెడ్డి ఇంట్లో పోలీసులు సోదాలు నిర్వహించగా.. దాదాపు 51 కర్ణాటక డిఫెన్స్ లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దీంతో మొత్తం 55 కర్ణాటక మద్యం బాటిళ్లను పోలీసులు సీజ్ చేశారు.కర్ణాటక నుంచి తక్కువ ధరకు డిఫెన్స్ మద్యం తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయాలు జరుపుతున్నట్లు విచారణలో బయటపడింది. ఒక్కో బాటిల్‌పై రూ.300 నుంచి రూ.500 వరకు లాభం పొందుతున్నట్లు తేలింది. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ.1.50 లక్షలు ఉంటుందని పోలీసుల అంచనా. గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు అమీర్‌పేట్ ఎక్సైజ్ సీఐ బానోత్ పటేల్ వెల్లడించారు.

# సీనియర్ నటి షావుకారు జానకి కన్నుమూత

ఇంటర్‌నెట్ డెస్క్:



తెలుగు చిత్రపరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా శుక్రవారం ఆమె చనిపోయారు. షావుకారు జానకి ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబసభ్యులు ఆమెను చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 94 ఏళ్ల వయసులో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆమె తుది శ్వాస విడిచారు.షావుకారు జానకి మరణంపై నడిగర్ సంఘం అధ్యక్షుడు నాజర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. షావుకారు జానకి భౌతికకాయాన్ని శుక్రవారం సాయంత్రం 5 గంటలనుంచి తేనామ్‌పేట్‌లోని సెనోటాఫ్ రోడ్‌లో.. అభిమానులు, స్నేహితులు, చిత్ర పరిశ్రమకు చెందిన వారు నివాళులు అర్పించటం కోసం ఉంచుతామని తెలిపారు.

### 70 ఏళ్ల సినీ ప్రస్థానం..

టేకుమళ్ల జానకి 1931 డిసెంబర్ 12వ తేదీన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించారు. విజయవారి 'షావుకారు' సినిమాతో 1950లో జానకి సినీరంగ ప్రవేశం చేశారు. మొదటి సినిమా పేరునే తన ఇంటి పేరుగా మార్చుకున్నారు. 'షావుకారు' జానకిగా పాపులర్ అయ్యారు. జానకి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో దాదాపు 380 చిత్రాలలో నటించారు. ఆమె చివరగా 2023లో వచ్చిన 'అన్నీ మంచి శకునములే' సినిమాలో కనిపించారు.

అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్

శ్రీ వరలక్ష్మీ దేవి అనుగ్రహంతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని కోరుకుంటూ...సకల శుభాలను ప్రసాదించే అమ్మవారి కృప అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ... కుటుంబ సభ్యులందరికీ ఆయురారోగ్యాలు, ఆనందం, శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...
పవిత్ర వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు
మీ
డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ గారు
పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత




# నియామకం కాబడిన ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్స్ ని మరియు వెంటనే విధుల్లోకి తీసుకోవాలి : డిటిఎఫ్



**నల్గొండ ఆగస్టు 21(అన్వేషనేత్రం):**

గత జూన్ లో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్స్ మరియు ఆయాల యొక్క సెలక్షన్ జరిగినది. కానీ మన జిల్లాలో ఇంతవరకు ఆ ఇన్స్ట్రక్టర్స్ మరియు ఆయాలు పాఠశాలలో చేరడం జరగలేదు. పిల్లలు మరియు ప్రైమరీ టీచర్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. మరియు చదువుకు ఆటంకం కలుగుతుంది. కావున వెంటనే నియామకం కాబడిన ఇన్స్ట్రక్టర్స్ మరియు ఆయాలను విధుల్లోకి తీసుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఉపాధ్యాయుల శాఖ పక్షాన కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి వెంకటేశం జిల్లా ప్రధాన కార్యదర్శి పి ఏడుకొండలు జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, జగతి, విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

ఈరోజు తేదీ:21-08-2026 శుక్రవారం నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని గుర్రంపోడు మండల కేంద్రం సుందరీకరణలో భాగంగా ఉదయం 11:00 గం"లకు నిర్వహించవలసిన =ఒదీ గెస్ట్ హౌస్,డ్రైన్స్ మరియు నూవీ రోడ్ల సమీక్ష కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల నిమిత్తము సాయంత్రం 05:00 గం"లకు నిర్వహించడమైనది.



ఇట్లు, ఎమ్మెల్యేగారి క్యాంప్ ఆఫీస్.




పవిత్ర శ్రావణ శుక్రవారాన, ఆ లక్ష్మీదేవి మీకు సకల సౌభాగ్యాలు అనుగ్రహించాలని, మీ ఇంట సకల సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, సుఖశాంతులు వెల్లివిరియాలని ప్రార్థిస్తూ.. తెలుగింటి మహిళలందరికీ... శ్రీ వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు.




వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు,వారి సతీమణి బీర్ల.ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత గారు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తన అధికారిక నివాసంలో వరలక్ష్మీ అమ్మవారిని నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజలు, అభిషేకాలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు..వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ప్రజలందరికీ శ్రీ బీర్ల అయిలయ్య గారు శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సిరిసంపదలు, ఆనందం, శాంతి వెల్లివిరియాలని ఆకాంక్షించారు.





# మణుగూరు బాలల సదనంలో, సౌకర్యాలు ఏర్పాట్లు

## ౹భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట




మణుగూరు ఆగస్టు 21 (అన్వేషనేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లోని బాలికల సదనంలో చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా వారికి కావలసిన సౌకర్యాలు కల్పించడం జరిగిందని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు. ఈనెల 20 తేదీ నాడు బాలికల సదనంలో ఆకస్మిక తనికి సమయంలో అక్కడ పిల్లలకు సరిపడా భోజన బల్లలు (డైనింగ్ టేబుల్స్) మరియు కుర్చీలు లేవని, శరణాలయంలో కనీస వసతులను మెరుగుపరచడానికి మరికొన్ని ఫ్యాన్లు మరియు ట్యూబ్ లైట్లు అవసరమని గమనించానని, వెంటనే పరిగణనలోకి తీసుకొని అవసరమైన భోజన బల్లలు, కుర్చీలు, ఫ్యాన్లు మరియు ట్యూబ్ లైట్లను సాయంత్రం నాటికి ఏర్పాటు చేయాలని మణుగూరు తహసీల్దార్ నరేష్‌ను ఆదేశించడం జరిగిందని,అదే రోజు పిల్లల ఇష్టానుసారం వారికి ప్రత్యేక విందును ఏర్పాటు చేయాలని కూడా ఆయన తహసీల్దార్‌కు సూచించడం జరిగిందని అన్నారు. తక్షణమే స్పందించిన మణుగూరు తహసీల్దార్ నరేష్ మరియు ఆయన బృందం, సాయంత్రం కల్లా అవసరమైన వసతులను మరియు ప్రత్యేక విందును ఏర్పాటు చేశారని అన్నారు. సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించడంలోనూ, పిల్లలకు అందుబాటులో ఉన్న వసతులను మెరుగుపరచడంలోనూ తహసీల్దార్ మరియు ఆయన బృందం చూపిన అంకితభావం, తక్షణ స్పందన మరియు వేగవంతమైన చర్యలను పరిగణలోకి తీసుకొని వారిని అభినందించడం జరిగిందని అన్నారు. సబ్ కలెక్టర్ డివిజన్ పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు మరియు ఇతర ప్రభుత్వ సంస్థలలోని చిన్నవైనప్పటికీ ముఖ్యమైన సమస్యలను గుర్తించి, తక్షణమే పరిష్కరించేందుకు తమ పరిధిలో ఇదే తరహా చొరవ చూపాలని ఆయన ఇతర అధికారులను కోరారు. సకాలంలో జోక్యం చేసుకోవడం మరియు బాధ్యతాయుతమైన యంత్రాంగం ద్వారా పిల్లలు మరియు విద్యార్థుల సంక్షేమాన్ని, వసతులను మెరుగుపరచడంలో అర్థవంతమైన మార్పును తీసుకురావచ్చని ఆయన అన్నారు.

# లంకమల్లారం బాలికల వసతి గృహంలో వైద్య శిబిరం

## విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

మణుగూరు: ఆగస్టు 21 (అన్వేష్ నేత్రం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లంకమల్లారం గిరిజన సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంలో శుక్రవారం ఆరోగ్య అవగాహన కార్యక్రమంతో పాటు వైద్య శిబిరం నిర్వహించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉమాదేవి వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థినులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనారోగ్యంతో ఉన్న విద్యార్థినులను గుర్తించి అవసరమైన వైద్య చికిత్స అందించారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల్య ఆహారం, మానవ అక్రమ రవాణా తదితర అంశాలపై అవగాహన కల్పించారు. తడి దుస్తులు ధరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను ఎల్లప్పుడూ పాటించాలని సూచించారు. అనంతరం వసతి గృహంలోని వంటశాలను వైద్యాధికారి పరిశీలించారు. వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల శుభ్రత, ఆహార భద్రతకు సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకురాలు డి. పరంగిణీ, ఆరోగ్య సహాయకులు రాంప్రసాద్, కృష్ణ, సహాయక నర్సు మంత్రసాని సుమ, ఆశా కార్యకర్త శైలజ తదితరులు పాల్గొన్నారు.







# లంకమల్లారం బాలికల వసతి గృహంలో వైద్య శిబిరం

## విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

మణుగూరు: ఆగస్టు 21 (అన్వేష్ నేత్రం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లంకమల్లారం గిరిజన సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంలో శుక్రవారం ఆరోగ్య అవగాహన కార్యక్రమంతో పాటు వైద్య శిబిరం నిర్వహించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉమాదేవి వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థినులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనారోగ్యంతో ఉన్న విద్యార్థినులను గుర్తించి అవసరమైన వైద్య చికిత్స అందించారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల్య ఆహారం, మానవ అక్రమ రవాణా తదితర అంశాలపై అవగాహన కల్పించారు. తడి దుస్తులు ధరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను ఎల్లప్పుడూ పాటించాలని సూచించారు. అనంతరం వసతి గృహంలోని వంటశాలను వైద్యాధికారి పరిశీలించారు. వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల శుభ్రత, ఆహార భద్రతకు సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకురాలు డి. పరంగిణీ, ఆరోగ్య సహాయకులు రాంప్రసాద్, కృష్ణ, సహాయక నర్సు మంత్రసాని సుమ, ఆశా కార్యకర్త శైలజ తదితరులు పాల్గొన్నారు.









అన్వేషనేత్రం

# బుల్లెట్ ట్రైన్ వచ్చేంత వరకు పోరాటం ఆగదు

మాజీ మార్కెట్ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 21 (అన్వేషనేత్రం):**

సూర్యాపేటకు బులెట్ ట్రైన్ వచ్చేంత వరకు తమ పోరాటం ఆగదని మాజీ మార్కెట్ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద బుల్లెట్ ట్రైన్ కోసం రిలే నిరాహార దీక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేయడం వల్ల జిల్లా ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు వ్యాపార, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఎన్నో ఏళ్లుగా సూర్యాపేట ప్రజలు రైలుమార్గం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం గుర్తించి బుల్లెట్ ట్రైన్ మార్గం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు.సూర్యాపేటకు రైలు వచ్చే వరకు ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, రైలుమార్గం సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, డిసిసి కార్యదర్శి నేరెళ్ల మధు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ నిషేధిత భూముల సమస్యను ఈ ప్రజాప్రభుత్వం పరిష్కరిస్తుంది-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు.

హైదరాబాద్: హైదరాబాద్ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు మీడియా సమావేశంలో మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేరిన భూముల సమస్యపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లాలోని 22ఏ నిషేధిత భూముల సమస్యపై సుమారు నాలుగు నెలల క్రితం తాను అసెంబ్లీలో ప్రస్తావించానని బీర్ల ఐలయ్య గారు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలని సంబంధిత శాఖ మంత్రి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని, రాష్ట్ర మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని కోరినట్లు చెప్పారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.కొంతమంది అధికారుల నిర్లక్ష్యం, తప్పిదాల కారణంగానే యాదాద్రి భువనగిరి జిల్లాలోని అనేక భూములు 22ఏ నిషేధిత జాబితాలోకి వెళ్లిన పరిస్థితి ఏర్పడిందని బీర్ల ఐలయ్య గారు అన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు సంబంధిత భూములను 22ఏ పరిధిలో ఉన్నట్లు



రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు సమాచారం పంపడం వల్ల, ఆయా భూములు నిషేధిత భూములుగా నమోదైనట్లు వివరించారు..ఏ పేదవాడి భూమిని లాక్కోవడం, ఎవరినీ ఇబ్బందులకు గురిచేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం కాదని బీర్ల ఐలయ్య గారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తోందన్నారు. పేదలకు భూములు అందించి, వారికి ఇళు నిర్మించి ఇచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో వాటిని ఓర్వలేక ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలోని 22ఏ నిషేధిత జాబితా నుంచి అర్హులైన భూములను తొలగించి బాధితులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారని బీర్ల ఐలయ్య గారు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా సుమారు 39 వేల కుటుంబాలకు సంబంధించిన భూములు ఈ సమస్యలో చిక్కుకున్నాయని చెప్పారు..ఈ సమస్యను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని, అర్హులైన భూ యజమానులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని బీర్ల ఐలయ్య గారు స్పష్టం చేశారు. పేదల భూములకు రక్షణ కల్పిస్తూ, వారికి న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# ఉపాధ్యాయుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకుని రావాలి

ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్యకు నిరసనగా ఈ జిల్లా కేంద్రంలో ప్రైవేట్ ఉపాధ్యాయ లెక్చర్స్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో నిరసన...



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 21 ( అన్వేషనేత్రం):**





ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరుతూ సూర్యాపేట పట్టణంలో యునైటెడ్ ట్రస్మా, ప్రైవేటు స్కూల్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో వందలాది మంది ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పలు వీధుల గుండా వారు ర్యాలీ నిర్వహిస్తూ మాదకద్రవ్యాల నుండి విద్యార్దులను కాపాడాలని, మాదకద్రవ్యాల విక్రయాన్ని అరికట్టాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు... ఉపాధ్యాయుల సంరక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు నినాదాలు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కొండ మల్లేపల్లి లో గంజాయి కి అలవాటు పడిన విద్యార్థులు తమ ప్రవర్తన మార్చుకోవాలని మందలించినందుకు గాను ప్రిన్సిపాల్ రూపారెడ్డిని దారుణంగా హత్య చేశారని ఈ సంఘటన ఉపాధ్యాయ లోకాన్ని తీవ్ర భయభ్రాంతులకు చేస్తుందని వారు అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం మందలిస్తారని అయినప్పటికీ కొందరు తల్లిదండ్రులు కూడా అర్థం చేసుకోవడం లేదని వాళ్ళు అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు మద్దతు ఇవ్వాలని వారి పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలని, సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని అన్నారు. చెడు అలవాట్లు నేర్చుకునే వీడియోల వలన విద్యార్థులు పాడవుతున్నారని కాబట్టి విద్యార్థులకు సెల్ ఫోన్ లను దూరంగా ఉంచాలని వారు తల్లిదండ్రులకు హితవుపలికారు. సమాజంలో జరుగుతున్నటువంటి హింసను అరికట్టడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ట్రాస్మా ప్రతినిధులు త్రివేణి హరి, ప్రకాష్ రెడ్డి, పగడాల ఉపేందర్ రెడ్డి, రామసాని శ్రీనివాస నాయుడు, ఖమ్మంపాటి భిక్షపతి, గాలి రమేష్, మారం లింగారెడ్డి, వెంపటి అజయ్ కుమార్, తీగల ఉపేందర్ రావు, నరసింహారావు, సోమరాజు, బాలకృష్ణ, పాల్గొన్నారు.





పవిత్ర శ్రావణ శుక్రవారాన, ఆ లక్ష్మీదేవి మీకు సకల సౌభాగ్యాలు అనుగ్రహించాలని, మీ ఇంట సకల సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, సుఖశాంతులు వెల్లివిరియాలని ప్రార్థిస్తూ..
తెలుగింటి మహిళలందరికీ... శ్రీ వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు.


# ఆరోపణలు చేస్తే వాటిని సహించేది లేదు"

కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో విప్‌లు బీర్ల ఐలయ్య, బల్మూరి వెంకట్,



దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

జవీపై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన విప్‌లు

ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ "రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిపై ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేస్తే వాటిని సహించేది లేదు" అని స్పష్టం చేశారు. అలాంటి వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ~×జజ, ౹ూజజ నాయకత్వాన్ని కోరారు."ముఖ్యమంత్రి తీసుకునే నిర్ణయాలను తప్పుబట్టే విధంగా, పార్టీకి మరియు ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించేలా కొంతమంది నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం" అని అన్నారు.పార్టీ క్రమశిక్షణ ముఖ్యంపార్టీలో ఉంపార్టీకి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా మాట్లాడడం సరికాదని, రాజకీయ విలువలు, గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని సూచించారు.కొండా సురేఖ గారు షోకాజ్ నోటీసులతో తనకు సంబంధం లేదని చెబుతున్న నేపథ్యంలో, తనపై వచ్చిన వ్యాఖ్యలను ఖండించాల్సిన బాధ్యత ఆమెపై ఉందని అన్నారు. వ్యక్తిగత వ్యాఖ్యల ద్వారా పార్టీకి, ప్రభుత్వానికి నష్టం కలిగించవద్దని హితవు పలికారు.

ప్రభుత్వాన్ని బలపర్చాలి

గత పది సంవత్సరాల పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైందని, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్న సమయంలో ప్రభుత్వాన్ని బలహీనపరిచేలా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదు అని అన్నారు.జవీ రేవంత్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీని, ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి పదవిని కించపరిచే వారిపై పార్టీ నాయకత్వం తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.చివరగా పార్టీ ఐక్యతను కాపాడుతూ, ప్రభుత్వ ప్రతిష్టను, రాజకీయ విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని విప్‌లు, ఎమ్మెల్యేలు ఉద్ఘాటించారు.



కేంద్రంలోని బీజేపీ మంత్రుల పిల్లలు, అటు కేటీఆర్, హరీష్ రావు, కవితల బిడ్డలు మాత్రం ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీల్లో చదువుకోవచ్చు...కానీ, మన తెలంగాణలోని సామాన్య, మధ్యతరగతి బిడ్డలకు మాత్రం ప్రపంచ స్థాయి విద్య అందని ద్రాక్షేనా?ఢిల్లీలోని కేంద్ర మంత్రుల నుంచి ఇక్కడి బీఆర్ఎస్ అగ్ర నాయకుల వరకు... తమ పిల్లలకు విదేశీ విద్యను అందిస్తున్నప్పుడు, మన రాష్ట్ర యువతకు ఆ స్థాయి విద్యా జ్ఞానం ఎందుకు దక్కకూడదు?

మన పిల్లలకు చదువుల పట్ల ఇంత కుట్ర ఎందుకు?ప్రపంచ స్థాయిలో పోటీపడే సత్తా, ప్రతిభ మన తెలంగాణ విద్యార్థులకు లేదా?ప్రపంచంతో పోటీ పడే టాలెంటెడ్ యువత మన దగ్గర ఉంది..

అందుకే, మన విద్యార్థులు ఎక్కడికో వెళ్లడం కాదు... అక్కడి అంతర్జాతీయ వర్సిటీలే మన గడ్డపైకి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సంకల్పించారు.స్వయంగా యూకే, యూఎస్ వెళ్లి హార్వర్డ్, ఎంఐటీ, లండన్ బిజినెస్ స్కూల్ వంటి విద్యాసంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని, ఆఫ్-సైట్ క్యాంపస్‌లను తెలంగాణకు తేవాలని సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రయత్నిస్తుంటే... దానికి కేంద్రం ఎందుకు అడ్డుపడుతుంది?

మీ పిల్లలకో న్యాయం...

తెలంగాణ బిడ్డలకో న్యాయమా?

మీరు ఇన్నాళ్లూ ఎలాగూ ఏమీ వెలగబెట్టలేదు, ఏమీ సాధించలేదని మీ పిల్లలే మీ మొఖం మీద చెప్తున్నారు.ఇప్పుడు రేవంత్ అన్న తెలంగాణ బిడ్డల భవిష్యత్తు కోసం మంచి చేస్తుంటే ఎందుకు అడ్డుపడుతున్నారు?

విదేశీ విద్య కొందరికే, కొన్ని వర్గాలకే పరిమితమా?

ప్రతిభ ఉన్న ప్రతి తెలంగాణ విద్యార్థికి దక్కాలి!

+వీ= దేవరకద్ర శాసన సభ్యులు

లిఔర్ ఏక్ బార్ కాంగ్రెస్ సర్కర్





బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కమిటీ ఆధ్వర్యంలో ఏడువ రోజు చేరుకున్న రిలే నిరాహార దీక్షలో కూర్చున్న రైతు కూలి సంఘానికి సంఘీభావం తెలిపి సూర్యాపేట లో మాట్లాడుతున్న జూ× వీ ా న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండరి డేవిడ్ కుమార్, ్ూ జిల్లా నాయకులు పోలేబోయిన కిరణ్





సకల ఐశ్వర్య దాయిని ఆ వరలక్ష్మి దేవి కటాక్షం ఎల్లవేళలా ఉండాలని మన ఇంటి మహాలక్ష్మి లో ఆనందోత్సవాలతో జరుపుకునే వరలక్ష్మీ వ్రతం శుభ సందర్భన తెలంగాణ ఆడపడుచులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు



కార్యక్రమంలో అర్హులైన కొత్త ఓటర్లను గుర్తించడం, ఓటర్ల పేర్లు సక్రమంగా ఉన్నాయో పరిశీలించడం, తొలగింపులు లేదా తప్పులుంటే వాటిని అధికారిక ప్రక్రియ ద్వారా సరిచేయడానికి సహకరించడం ముఖ్యమైన బాధ్యత. 18 ఏళ్లు పూర్తిచేసుకున్న లేదా అర్హత తేదీ నాటికి 18 ఏళ్లు పూర్తిచేసుకునే భారతీయ పౌరులు ఖీశీతీఎ-6 ద్వారా నమోదు చేసుకోవచ్చు.



మీ కార్యక్రమానికి సరిపోయేలా బలమైన కోటేషన్:

సర్ కార్యక్రమంలో ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడుదాం

మేడ్చల్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ తరపున,డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ గారి ఆదేశాల మేరకు, ూ×= కార్యక్రమంలో ఎస్సీ వర్గాలకు చెందిన ప్రతి కుటుంబాన్ని చేరుకుని ఓటరు జాబితాను పరిశీలిద్దాం.

18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడికి కొత్త ఓటు నమోదు చేయించేందుకు సహకరిద్దాం. ఓటు తొలగించబడిన అర్హులైన వారికి అధికారిక ప్రక్రియ ద్వారా తమ హక్కును తిరిగి పొందేలా మార్గనిర్దేశం చేద్దాం. మరణించిన వారు, వేరే ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిన వారు వంటి వివరాలను కూడా నిజాయితీగా గుర్తించి అధికారులకు తెలియజేద్దాం.

ఒక్క ఓటు కూడా అన్యాయంగా కోల్పోకూడదు --- ఒక్క అర్హుడి ఓటు కూడా నమోదు కాకుండా మిగలకూడదు.ప్రతి బూత్‌లో ఎస్సీ డిపార్ట్మెంట్ కార్యకర్తలు బాధ్యతగా పనిచేసి, ప్రజలకు అవగాహన కల్పించి, ప్రజాస్వామ్య హక్కును బలోపేతం చేద్దాం.

జై కాంగ్రెస్ ? । జై కాంగ్రెస్ ?

మీ

చింతల నిర్మలా రెడ్డి


రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు

# సెప్టెంబర్ 3న సిద్దిపేట జిల్లా సదస్సును విజయవంతం చేయండి



జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ గారి ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పాకాల అనిల్ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు భూమిగారి రాజేందర్ కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడుతూ చేవెళ్ల డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కిందని డాక్టర్ అంబేద్కర్ అభయాహస్థాం పథకం ద్వారా దళితులకు 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు దానిని వెంటనే అమలు చేయాలని దళితులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని లేదంటే మరో పోరాటానికి సిద్ధపడతామని అన్నారు అలాగే అర్హులైన ప్రతి కుటుంబానికి మూడెకరాల భూమి ఇవ్వాలని పరిశుధ్య కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 25 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు భూమిగారి నర్సింలు. మల్లిగారి వినయ్.భూమిగారి విజయ్. సంజిత్. గంధమాల మహేష్, భూమిగారి శివ. హనుమంతు. సాయి. శ్రావణ్. నాగిని రాజు. వివేక్ .రమణ. దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రజలందరికీ శ్రావణ శుక్రవా రం....శ్రీవరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు..



రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ

పసుపు, కుంకుమలతో అలంకరించి, మంగళహారతులతో కొలిచే శ్రీ వరలక్ష్మీ అమ్మవారి కృపతో ప్రతి ఇంటా శుభమంగళాలు వెల్లివిరియాలి. ఈ పవిత్ర శ్రావణ శుక్రవారం కుటుంబ సభ్యులందరికీ ఆరోగ్యం, సౌభాగ్యం, సంతోషం, సిరిసంపదలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను...????

శ్రీమతి కొండా సురేఖగారు

అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు

మీ... సిలివేరు అనిల్

యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు


# ఉప్పల్ సాయిబాబా కాలనీ లో 60 లక్షల తో అభివృద్ధి పనులు ప్రారంభం

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,

ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి.పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు అందులో భాగంగానే శుక్రవారం పరమేశ్వర్ రెడ్డి , సాయిబాబా కాలనీ లో విస్తృతంగా పర్యటించారు. 60 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు,

కాలనీ వాసులతో కలిసి పరిశీలించారుఉప్పల్ సాయిబాబా కాలనీ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం తోపాటు తొందరలోనే సీసీ రోడ్లు పనులు పూర్తి చేస్తామని పరమేశ్వర్ రెడ్డి తెలిపారుఈ కార్యక్రమం లో సాయిబాబా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బిక్షపతి గౌడ్ గారు,ప్రధాన కార్యదర్శి పి.ఆర్ సుబ్బారెడ్డి గారు,యుగంధర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ సునీత నర్సింహారెడ్డి మరియు తుమ్మల దేవి రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,రామచంద్రయ్య శ్రీకాంత్ నరేష్ గౌడ్ మౌలానా రామాచారి ఉపేందర్ యాదవ్ రమణారెడ్డి లక్ష్మారెడ్డి శ్రీనివాస్ వెంకట్ రెడ్డి సురేష్ వెంకటేష్ దామోదర్ రెడ్డి బిక్షం రెడ్డి అంజిరెడ్డి నరసింహ సత్తిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు









ప్రజల మనసుల్లో నిలిచే నాయకత్వం
ప్రజల కోసం నిలబడే నాయకుడు..
మన శ్రీనన్న

# చిట్టారమ్మ పోచమ్మ ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

బోడుప్పల్: ఇందిరా నగర్ కాలనీలోని చిట్టారమ్మ పోచమ్మ అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు పోగుల నరసింహ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బొమ్మక కల్యాణ్, కొత్త కిషోర్ గౌడ్, చేంగిచెర్ల డివిజన్ అధ్యక్షులు పోగుల దిలీప్ రెడ్డి, జక్క రాములు, పుల్లకండ్ల జంగారెడ్డి, ధనగల్ల యాదగిరి, విశ్వం గుప్తా తదితరులు పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.













నకిరేకల్: శ్రావణ మాసం సందర్భంగా ఉద్దీపణ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క గారు తన స్వగృహంలో శ్రీ వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమం నిర్వహించారు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేషం అమ్మవారిని దర్శించుకున్నారు ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అయన ఆకాంక్షించారు.

# అమెరికా పర్యటనకు రాజకీయ అడ్డంకులు -- బీజేపీ కుట్రలు ఇక కొనసాగవు

## తెలంగాణ యువత భవిష్యత్తు కోసం సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడం దుర్మార్గం: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**వరంగల్, ఆగస్టు 21:**

అడిషనల్ కలెక్టర్ గణేష్ ఐఏఎస్ గారిని దళితుల సమస్యల పై కలిసి మరియు కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఎస్సీ సెల్ మీటింగ్ కి ఆహ్వానించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి అమెరికా పర్యటనకు రాజకీయ ప్రేరిత అడ్డంకులు సృష్టించడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణను విద్య, నైపుణ్యాలు, పరిశ్రమలు, సాంకేతికత, పెట్టుబడుల రంగాల్లో ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి గారు విదేశీ పర్యటనలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి వాటిని తెలంగాణ విద్యార్థులకు అందించాలనే దృక్పథంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రిని రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుకోవడం దురదృష్టకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం తెలంగాణ యువతకు ప్రపంచ స్థాయి విద్య అందించడం, కొత్త నైపుణ్యాలు సాధించేందుకు అవకాశం కల్పించడం, ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దడం అని ఆయన పేర్కొన్నారు. అయితే బీజేపీ విద్య, ఉపాధి, అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి పెట్టకుండా కులం, మతం ఆధారిత విభజన రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తోందని





విమర్శించారు. విద్యావంతులైన యువత ప్రశ్నిస్తుందని, ప్రభుత్వాల పనితీరును విశ్లేషిస్తుందని, తమ హక్కులు, అవకాశాలు, భవిష్యత్తు గురించి ఆలోచిస్తుందని ఆయన అన్నారు. అందుకే యువతను జ్ఞానవంతులుగా కాకుండా కుల, మత భావోద్వేగాలకే పరిమితం చేయాలనే రాజకీయ ధోరణి బీజేపీలో కనిపిస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అమెరికా పర్యటన ద్వారా తెలంగాణ విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా అవకాశాలు తీసుకురావాలని ప్రయత్నిస్తే, దానికి రాజకీయ అడ్డంకులు సృష్టించడం ప్రజల్లో అనుమానాలకు దారితీస్తోందని ఆయన అన్నారు. "రేవంత్ రెడ్డి గారు ప్రపంచాన్ని చూస్తే తెలంగాణ పిల్లలు కూడా ప్రపంచాన్ని చూస్తారు. ఆయన ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థలను తెలంగాణకు తీసుకువస్తే మన పిల్లల భవిష్యత్తు మారుతుంది. తెలంగాణ యువతకు మంచి విద్య, ఉద్యోగాలు, నైపుణ్యాలు లభిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుంది. అలాంటి ప్రయత్నాలను అడ్డుకోవడం అంటే తెలంగాణ భవిష్యత్తును అడ్డుకోవడమే," అని డాక్టర్ రామకృష్ణ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాల అభివృద్ధికి సహకరించాల్సిన బాధ్యత కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. ఒక ముఖ్యమంత్రి విదేశీ పర్యటన ద్వారా పెట్టుబడులు, విద్యా అవకాశాలు, సాంకేతిక అభివృద్ధి తీసుకురావాలని ప్రయత్నిస్తే సహకరించాల్సింది పోయి అడ్డంకులు సృష్టించడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. "ఇది కేవలం రేవంత్ రెడ్డి గారి పర్యటన విషయం కాదు. ఇది తెలంగాణ పిల్లల భవిష్యత్తు విషయం. మన పిల్లలకు ప్రపంచ స్థాయి విద్య, అవకాశాలు, జ్ఞానం అవసరం. కులం, మతం పేరుతో రాజకీయాలు చేసే రోజులు ముగియాలి. తెలంగాణ యువత చదవాలి, ఆలోచించాలి, ప్రశ్నించాలి, ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదగాలి," అని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు. బీజేపీ రాజకీయ కుట్రలు, అడ్డంకులు తెలంగాణ రైజింగ్‌ను ఆపలేవని, సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలిపారు. "రాజకీయాలు వస్తాయి, పోతాయి. కానీ పిల్లల భవిష్యత్తు శాశ్వతం. ఆ భవిష్యత్తు కోసం సీఎం రేవంత్ రెడ్డి గారు చేస్తున్న ప్రతి ప్రయత్నానికి తెలంగాణ ప్రజలు, యువత అండగా నిలవాలి," అని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ ఆరూరి సాంబయ్య చిరంజీవి రమేష్ అశోక్ కోర్నేల్ వినోద్ డాక్టర్స్ సెల్ శ్రవణ్ లీగల్ సెల్ రాజ్కుమార్ బీసీ సెల్ జగన్ గౌడ్ రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# సభా నియమాల సమీక్షకు రూల్స్ కమిటీ శ్రీకారం.. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి






**నల్లగొండ, ఆగస్టు 21 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

తెలంగాణ శాసన మండలిలో రూల్స్ కమిటీ ప్రాథమిక సమావేశం శుక్రవారం కమిటీ హాల్‌లో జరిగింది. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ హాజరయ్యారు. మండలి సభ్యులు శంకర్ నాయక్, శ్రీపాల్ రెడ్డి, తీన్మార్ మల్లన్న, కోటి రెడ్డి, బస్వరాజు సారయ్య, మల్కా కొమురయ్య, నెల్లికంటి సత్యం, మండలి కార్యదర్శి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సభా నియమాలు చట్టసభ గౌరవం, ఔన్నత్యాన్ని కాపాడటంతోపాటు కార్యక్రమాలను క్రమబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించడంలో కీలకమని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నిబంధనలను ఎప్పటికప్పుడు సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యలను సభ్యులు సమర్థంగా ప్రస్తావించేందుకు, అర్థవంతమైన చర్చలకు అనుకూల వాతావరణం కల్పించేలా నిబంధనల్లో అవసరమైన మార్పులు చేపట్టాలని సూచించారు. మండలి సమావేశాలు మరింత సమర్థంగా, సజావుగా జరిగేలా సభ్యుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సమగ్రంగా చర్చించాలని కమిటీకి తెలిపారు. సభా సంప్రదాయాలు, నియమ నిబంధనలను గౌరవిస్తూ తెలంగాణ శాసన మండలిని దేశంలోని ఇతర శాసన మండళ్లకు ఆదర్శంగా నిలిపేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కమిటీ సభ్యులు పలు అంశాలపై తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు.

# ప్రజలకు ఉపయోగపడే వేదికగా వద్త్య దేవేందర్ నాయక్ కన్వెన్షన్ హాల్

## శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్లగొండ/కొండమల్లేపల్లి (అన్వేషణేత్రం ప్రతినిధి): చిన్నఅడిశర్లపల్లి స్టేజీ వద్ద దేవరకొండ మాజీ మునిసిపల్ చైర్మన్ వద్త్య దేవేందర్ నాయక్ నూతనంగా ఏర్పాటు చేసిన వద్త్య దేవేందర్ నాయక్ ఏసీ కన్వెన్షన్ హాల్‌ను శుక్రవారం ప్రారంభించారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేతతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్వెన్షన్ హాల్ నిర్వాహకుడు వద్త్య దేవేందర్ నాయక్‌కు వారు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలతో కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేయడం



అభినందనీయమని బాలు నాయక్ పేర్కొన్నారు. వివాహాలు, శుభకార్యాలు, ఇతర సామాజిక కార్యక్రమాలకు ఈ వేదిక ప్రజలకు ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, దేవరకొండ మునిసిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహతో పాటు వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది

## నల్లగొండలో మున్నూరు కాపు వసతి గృహ నిర్మాణానికి భూమి పూజ

నల్లగొండ, ఆగస్టు 21 (అన్వేషనేత్రం ప్రతినిధి): నల్లగొండ పట్టణ సమీపంలో మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. నల్లగొండ--హైదరాబాద్ ప్రధాన రహదారిలోని ఎన్‌ఆర్‌ఎస్ గార్డెన్స్ సమీపంలో మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ట్రస్ట్ అధ్యక్షుడు నేతి రఘుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి శాసనమండలి మాజీ ఉప సభాపతి నేతి విద్యాసాగర్, మాజీ



ఎమ్మెల్సీ పూల రవీందర్ ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వసతి గృహ నిర్మాణానికి అవసరమైన నిధుల సమీకరణకు తమ వంతు సహకారం అందిస్తామని వారు తెలిపారు. నల్లగొండ జిల్లాలోని మున్నూరు కాపు కుటుంబాలన్నీ నిర్మాణంలో భాగస్వాములు కావాలని



పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నల్లగొండకు ఉన్నత విద్య కోసం వచ్చే విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించడమే ఈ నిర్మాణం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు వసతి సమస్యతో ఇబ్బందులు పడకుండా సురక్షితమైన వాతావరణంలో చదువుకునే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాల పెంపునకు అనుకూలంగా వసతి గృహాన్ని తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. నిర్మాణానికి అవసరమైన నిధులను తెలంగాణలోని మున్నూరు కాపు ఎమ్మెల్యేలు, ఎంపీలు, వివిధ పదవుల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, సమాజంలోని దాతల సహకారంతో సమీకరిస్తామని నిర్వాహకులు వెల్లడించారు. ఈ నిర్మాణాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి తోకల వెంకటకృష్ణ, కోశాధికారి నేతి ఉమామహేశ్వర్, గౌరవ అధ్యక్షుడు కాటం సునీల్, ఉపాధ్యక్షుడు మేకల వెంకన్న, సహాయ కార్యదర్శి రామగిరి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు కంచనపల్లి జవహర్‌లాల్, తూడి జనార్దన్ పటేల్, నాగులంచి స్వామి తదితరులు పాల్గొన్నారు. ట్రస్ట్ బోర్డు సభ్యులు వాసుదేవుల వెంకటనర్సయ్య, శేషనాల రఘువీర్, వోలి సమీర్‌కుమార్, గాలి వెంకటేశ్వరరావు, వైద్యం వెంకటేశ్వర్లు, కేసిడి వెంకటనర్సయ్య, నాగులపల్లి శ్యాంసుందర్, జువ్వాజి ఇంద్రయ్య, కంచి సత్యనారాయణ, పందిరి వేణుతో పాటు సంఘం నాయకులు పందిరి వెంకటేశ్వరమూర్తి, సుధాకర్, వసంతరావు, పంతులు శ్రీనివాస్, ప్రవీణ్, పజ్జూరి గిరి తదితరులు హాజరయ్యారు. వీడియో పాత్రికేయుడు చేపూరి రవి కార్యక్రమాన్ని చిత్రీకరించారు.

కార్యక్రమంలో అర్హులైన కొత్త ఓటర్లను గుర్తించడం, ఓటర్ల పేర్లు సక్రమంగా ఉన్నాయో పరిశీలించడం, తొలగింపులు లేదా తప్పులుంటే వాటిని అధికారిక ప్రక్రియ ద్వారా సరిచేయడానికి సహకరించడం ముఖ్యమైన బాధ్యత. 18 ఏళ్లు పూర్తిచేసుకున్న లేదా అర్హత తేదీ నాటికి 18 ఏళ్లు పూర్తిచేసుకునే భారతీయ పౌరులు ఖీశీతీఎ-6 ద్వారా నమోదు చేసుకోవచ్చు.
మీ కార్యక్రమానికి సరిపోయేలా బలమైన కోటేషన్:సర్ కార్యక్రమంలో ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడుదాం
మేడ్చల్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ తరఫున,
డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ గారి ఆదేశాల మేరకు, ాx= కార్యక్రమంలో ఎస్సీ వర్గాలకు చెందిన ప్రతి కుటుంబాన్ని చేరుకుని ఓటరు జాబితాను పరిశీలిద్దాం. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడికి కొత్త ఓటు నమోదు చేయించేందుకు సహకరిద్దాం. ఓటు తొలగించబడిన అర్హులైన వారికి అధికారిక ప్రక్రియ ద్వారా తమ హక్కును తిరిగి పొందేలా మార్గనిర్దేశం చేద్దాం. మరణించిన వారు, వేరే ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిన వారు వంటి వివరాలను కూడా నిజాయితీగా గుర్తించి అధికారులకు తెలియజేద్దాం. ఒక్క ఓటు కూడా అన్యాయంగా కోల్పోకూడదు --- ఒక్క అర్హుడి ఓటు కూడా నమోదు కాకుండా మిగలకూడదు.
ప్రతి బూత్‌లో ఎస్సీ డిపార్ట్మెంట్ కార్యకర్తలు బాధ్యతగా పనిచేసి, ప్రజలకు అవగాహన కల్పించి, ప్రజాస్వామ్య హక్కును బలోపేతం చేద్దాం.
జై భీమ్ ? । జై కాంగ్రెస్ ?
చంద్రయ్య
మేడ్చల్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్




రాష్ట్ర ఒబిసి విభాగం కన్వీనర్ డాక్టర్ కేటూరి వెంకటేష్ గారికి స్వగతం పలికిన డాక్టర్ గడ్డం శ్రీనివాస్ పిసిసి రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్

లిమేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఓబీసీ డిపార్ట్మెంట్ కమిటీలు వేయడానికి దరఖాస్తులు స్వీకరించడానికి ాచీ= పుష్ప ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్.కేటూరి వెంకటేష్ గారు వచ్చిన సందర్భంగా శాలువాతో వారికి స్వగతం పలికిన డాక్టర్ గడ్డం శ్రీనివాస్ వైస్ చైర్మన్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్





RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

ఆట



# యువరాజ్ సింగ్ కోచ్‌గా రెండో ఇన్నింగ్స్ !



టీమిండియా మాజీ ఆల్‌రౌండర్, ప్రపంచకప్ విజేత యువరాజ్ సింగ్ కోచ్‌గా తన రెండో ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సిద్ధమయ్యాడు. ఇప్పటికే మెంటార్‌గా ఆటగాళ్లకు దిశానిర్దేశం చేస్తున్న యువరాజ్ సింగ్.. ప్రొఫెషనల్ క్రికెట్‌లో అధికారికంగా ఇప్పటి వరకు కోచ్‌గా వ్యవహరించలేదు. అప్‌కమింగ్ ఐపీఎల్ 2027 సీజన్‌లో యువరాజ్ సింగ్ కోచ్‌గా అరంగేట్రం చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీకి హెడ్ కోచ్‌గా యువరాజ్ సింగ్ బాధ్యతలు చేపట్టబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే యువరాజ్ సింగ్ నియామక ప్రక్రియ పూర్తయిందని, ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందే బాధ్యతలు స్వీకరిస్తాడని ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2027 మినీ వేలంలో యువరాజ్ సింగ్ పాల్గొంటాడని తెలుస్తోంది. హెడ్ కోచ్‌గా యువరాజ్ సింగ్‌కు కళ్లు చెదిరే పారితోషకం ఇచ్చేందుకు ఢిల్లీ యాజమాన్యం సిద్ధమైందని సమాచారం. రూ.9.5 కోట్ల భారీ వేతనంతో యువరాజ్ సింగ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఐపీఎల్ వర్గాలు పేర్కొన్నాయి. 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే ఓ కోచ్ అందుకున్న అత్యధిక పారితోషకం ఇదే కావడం విశేషం. ఇప్పటి వరకు రికీ పాంటింగ్ పేరిట ఈ రికార్డ్ ఉంది. పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్‌గా రికీ పాంటింగ్ రూ.9 కోట్ల వేతనం అందుకుంటున్నట్లు సమాచారం. అతని తర్వాత స్టీఫెన్ ఫ్లేమింగ్ రూ.7.5 కోట్లు, లక్నో సూపర్ జెయింట్స్ డైరెక్టర్‌గా జహీర్ ఖాన్ రూ. 5 కోట్లు, రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ రూ.4.5 కోట్లు, ఆండీ ఫ్లవర్, జస్టిన్ లాంగర్ రూ.4 కోట్ల చొప్పున వేతనం తీసుకున్నట్లు సమాచారం. ఐపీఎల్ చరిత్రలోనే ఢిల్లీ క్యాపిటల్స్ ఇప్పటి వరకు టైటిల్ గెలవలేదు. యువరాజ్ సింగ్ పర్యవేక్షణలోనైనా ఆ ముచ్చట తీర్చుకోవాలనే ఉద్దేశంతో ఆ జట్టు ఉంది. రిషభ్ పంత్ తిరిగి ఢిల్లీ క్యాపిటల్స్‌లో చేరే అవకాశాలు ఉన్నాయి. లక్నో సూపర్ జెయింట్స్ సారథ్య బాధ్యతల నుంచి తప్పుకున్న రిషభ్ పంత్.. తిరిగి ఢిల్లీ క్యాపిటల్స్ సారథ్య బాధ్యతలు చేపడుతాడని ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ ఆరంభంలో మెరుగైన ప్రదర్శన చేసినా.. కీలక సమయంలో చేతులెత్తేసింది. 14 మ్యాచ్‌ల్లో 7 మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో ఆరో స్థానంలో నిలిచింది.



# బీసీసీఐపై మాజీ క్రికెటర్ కీర్తి ఆజాద్ ఆగ్రహం

భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)పై మాజీ క్రికెటర్, 1983 ప్రపంచకప్ విన్నర్ కీర్తి ఆజాద్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్‌పై ఏజ్ ఫ్రాడ్ ఆరోపణలు వస్తున్నాయని, అతనిపై చర్యలు తీసుకుంటారా? అని ప్రశ్నించాడు. జూనియర్ లెవెల్ క్రికెట్ సెలెక్షన్‌లో ఎంపికయ్యేందుకు మిథున్ మన్హాస్ ఏజ్ ఫ్రాడ్‌కు పాల్పడినట్లు జమ్మూ కశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ మాజీ జాయింట్ సెక్రటరీ సుదర్శన్ మెహతా ఆరోపించారు. మాజీ డీఎస్పీ అయిన సుదర్శన్ మెహతా.. మిథున్ మన్హాస్‌పై చర్యలు తీసుకోవాలని కోర్టును కూడా ఆశ్రయించారు. సబ్-జూనియర్, జూనియర్ విభాగాల్లోని నేషనల్ టోర్నీల ఎంపికకు అర్హత సాధించేందుకు మన్హాస్ రెండు వేర్వేరు పట్టిన తేదీలను సమర్పించారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రాథమిక విచారణ జరిపి సెప్టెంబర్ 3లోపు నివేదిక సమర్పించాలని జమ్మూలోని స్థానిక కోర్టు పోలీసులను ఆదేశించింది. ఈ న్యూస్ క్లిప్‌ను ఎక్స్ వేదికగా షేర్ చేసిన కీర్తి ఆజాద్.. బీసీసీఐ ఏం చేస్తుందని విమర్శలు గుప్పించాడు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఏం చేస్తోంది? ఏజ్ ఫ్రాడ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని అధ్యక్షుడిగా ఎన్నుకుంది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA




# 90 ఏళ్ల ఘనమైన నట వారసత్వం మాది

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 90 ఏళ్ల ఘనమైన కుటుంబ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్న అక్కినేని త్రయం అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, అఖిల్ తాజాగా సరికొత్త స్టైలిష్ లుక్స్‌తో అదరగొట్టారు. ప్రముఖ అంతర్జాతీయ వినోద మీడియా సంస్థ 'వెరైటీ ఇండియా' రెండో ఎడిషన్ కవర్ పేజీపై ఈ ముగ్గురు హీరోలు మెరిశారు. ఈ సందర్భంగా నాగార్జునతో పాటు అతడి కుమారులు వారి సినీ ప్రయాణం, కెరీర్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అక్కినేని కుటుంబం నుంచి తొమ్మిది దశాబ్దాల సినిమా చరిత్ర కొనసాగుతుండటం పట్ల టాలీవుడ్ కింగ్ నాగార్జున సంతోషం వ్యక్తం చేశారు. లెగసీ అంటే కేవలం నటులుగా ఉండటం కాదని, మొత్తం సినిమా రంగానికే సేవ చేయడమని ఆయన స్పష్టం చేశారు. అక్కినేని నాగేశ్వరరావు అడుగుజాడల్లో తాను ప్రయాణించానని, ఇప్పుడు తన కుమారులు నాగచైతన్య, అఖిల్ కూడా అదే బాటలో నడుస్తున్నారని తెలిపారు. సృజనాత్మక రంగంలో క్రమశిక్షణ ఎంత ముఖ్యమో చెబుతూ, షూటింగ్ సెట్స్‌లో ఎవరికోసం ఎప్పుడూ ఇబ్బంది కలిగించకూడదనే తన సిద్ధాంతాన్ని గుర్తుచేసుకున్నారు. 'శివ', 'గీతాంజలి' వంటి సాహసోపేతమైన చిత్రాలతో తాను ఎలా కొత్త మార్గాన్ని ఎంచుకున్నానో, అదే రీతిలో కుమారులు కూడా సొంత గుర్తింపు తెచ్చుకోవాలని నాగార్జున ఆకాంక్షించారు. నాగచైతన్య మాట్లాడుతూ.. దాదాపు 90 ఏళ్ల సినిమా ప్రయాణం కాలాతీతమైనదని, తాత నాగేశ్వరరావు, తండ్రి నాగార్జునల నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని చైతూ తెలిపారు. సినిమా పరిశ్రమలోకి వచ్చిన మొదట్లో తనకంటూ ఒక స్టైల్ వెతుక్కునే క్రమంలో ఎంతో ఒత్తిడిని ఎదుర్కొన్నానని, అయితే కాలక్రమేణా సినిమాపై ఉన్న ఇష్టంతో ఆ సవాళ్లను అధిగమించానని చెప్పారు. అక్కినేని కుటుంబం అందించిన లెగసీని కాపాడుకోవడం తమ బాధ్యత అని యంగ్ హీరో అఖిల్ అక్కినేని పేర్కొన్నారు. తమ కుటుంబం నుంచి వచ్చిన వారసత్వాన్ని 'బంగారు బ్యాటన్'తో పోల్చిన ఆయన, దానిని మరింత ముందుకు తీసుకువెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. తాత ఇచ్చిన వారసత్వాన్ని ఎప్పటికీ గుండెల్లో దాచుకుంటామని అఖిల్ భావోద్వేగంగా పంచుకున్నారు.

# మ్యూజికల్ డ్రామా..జగమే సంగీతం

టాలీవుడ్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన మ్యూజికల్ డ్రామా సిరీస్ 'జగమే సంగీతం' ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సిరీస్ ప్రపంచవ్యాప్త ప్రీమియర్ తేదీని అధికారికంగా ప్రకటించింది. కర్ణాటక సంగీత నేపథ్యంతో రూపొందిన ఈ ఒరిజినల్ సిరీస్ సెప్టెంబర్ 4 నుంచి ప్రసారం కానుంది. ప్రముఖ హిందీ సిరీస్ 'బందిష్ బాండిట్స్' స్ఫూర్తితో తెరకెక్కిన ఈ ప్రాజెక్ట్‌ను పల్నాటి సూర్య ప్రతాప్ సృష్టించి దర్శకత్వం వహించగా, సుష్మిత కొణిదెల నిర్మించారు. ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, మధుబాల ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో అక్షయ్ లగుసాని, సుస్మితా శెట్టి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వంగాల సూర్య మనోజ్, శ్రావణి సముద్రాల, ఎ.ఆర్. ప్రభావ్ ఈ సిరీస్‌కు కథను అందించగా, విశాల్ చంద్రశేఖర్ అందించిన సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. కర్ణాటక సంగీత సంప్రదాయాలను సమకాలీన శ్రుతులతో మేళవిస్తూ ఆయన అందించిన స్వరాలు ఈ కథకు ప్రాణం పోశాయని చెప్పవచ్చు. భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా 240కి పైగా దేశాల్లో తెలుగుతో పాటు తమిళ డబ్బింగ్ వెర్షన్, ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో ప్రైమ్ వీడియోలో ఈ సిరీస్ అందుబాటులోకి రానుంది. ఈ కథ విషయానికొస్తే.. కర్ణాటక సంగీత వారసత్వాన్ని కలిగిన కుటుంబం మరియు దాని మూలాల చుట్టూ ఈ సిరీస్ తిరుగుతుంది. తన తాత గారి సంగీత వారసత్వాన్ని కొనసాగించాలనుకునే బాలు అనే యువకుడు.. కుటుంబ బంధాలు, రహస్యాలు, సాంప్రదాయ కట్టుబాట్ల మధ్య ఎలా నలిగిపోయాడనేదే ప్రధానాంశం. తన కుటుంబం నిర్మించిన ప్రతిష్టను కాపాడుకుంటూనే, తనకంటూ ప్రత్యేకమైన కళాత్మక స్వరాన్ని ఎలా కనుగొన్నాడనే భావోద్వేగ ప్రయాణాన్ని ఇందులో చూపించనున్నారు. సంగీతంలోని భావోద్వేగ శక్తిని చాటిచెప్పే హృద్యమైన కథే 'జగమే సంగీతం' అని, సంప్రదాయం, ఆశయం వంటి అంశాలను ఇది అద్భుతంగా అన్వేషిస్తుందని తెలిపారు. అలాగే నిర్మాత సుష్మిత కొణిదెల మాట్లాడుతూ.. సంగీతం కేవలం ఒక కళ మాత్రమే కాకుండా, ఆ కుటుంబంలోని ప్రేమ, సంఘర్షణలను తెలిపే భావోద్వేగ భాషగా ఎలా మారుతుందో ఈ సిరీస్ ద్వారా చూపిస్తున్నామని పేర్కొన్నారు. అసాధారణ నటీనటులతో తెరకెక్కిన ఈ సంగీత భరిత ప్రయాణాన్ని ప్రేక్షకులు తప్పకుండా ఆస్వాదిస్తారని యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434